# పత్రికా ప్రకటన

తేది.26.09.2017.

## అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పెట్రోల్ దొంగిలిస్తున్న వ్యక్తి అరెస్టు

## అతని వద్దనుండి సుమారు 20 లీటర్ల పెట్రోల్ స్వాధీనం

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.26.09.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ, సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి, పూర్ణానంద పేట, కరుణాహోటల్ సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ఆ నిందితులు అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో, జామతోట సుబ్బారాజు నగర్ లోని కాళీ ప్రదేశంలో పార్కచేసి ఉన్న మోటారు సైకిల్‌లోని పెట్రోల్ దొంగిలించినట్లు వెల్లడి కావడంతో అతిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి సుమారు 20 లీటర్ల పెట్రోల్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో విజయవాడ, అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్, న్యూరాజరాజేశ్వరీ పేటకు చెందిన గురివిందల బాల వెంకట సాయి భాస్కర్ అలియాస్ సాయి అలియాస్ భాస్కర్ (19) డీలక్స్ ప్లాస్టిక్ పైపుల షాపు హెల్పర్‌గా పనిచేస్తున్నట్లు బైకుతోలే అలవాటు ఉన్నట్లు, బైకు తోలుటకు పెట్రోల్ కొనుటకు డబ్బులు సరిపోక పెట్రోల్‌ను దొంగిలించాలని నిర్ణయించుకుని రాత్రిసమయంలో తిరుగుతూ రోడ్డు ప్రక్కన, ఇళ్ళముందు పార్కచేసిన మోటారు సైకిళ్ళలో పెట్రోల్ దొంగిలిస్తున్నట్లు, ఇదే క్రమంలో ది.21.09.2017వ తేది రాత్రి 12.30 గంటల సమయంలో అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో, జామతోట సుబ్బారాజు నగర్ లోని కాళీ ప్రదేశంలో పార్కచేసి ఉన్న మోటారు సైకిల్‌లో పెట్రోల్ దొంగిలించినట్లు వెల్లడి కావడంతో అతిని ది.26.09.2017వ తేది సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి, పూర్ణానంద పేట, కరుణాహోటల్ సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న గురివిందల బాల వెంకట సాయి భాస్కర్ అలియాస్ సాయి అలియాస్ భాస్కర్ (19)ను అరెస్టు చేసి అతని వద్దనుండి సుమారు 20 లీటర్ల పెట్రోల్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --